లా కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని లా కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల ఎల్ఎల్బీ, మూడేళ్ల ఎల్ఎల్బీ ఆనర్స్, ఐదేళ్ల బీఏ ఎల్ఎల్బీ, ఐదేళ్ల బీకాం ఎల్ఎల్బీ, ఐదేళ్ల బీబీఏ ఎల్ఎల్బీ కోర్సుల మూడో సెమిస్టర్ రెగ్యులర్, ఎల్ఎల్ఎం మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈ నెల 27 నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

ఓటర్ లిస్టు సవరణలపై సమావేశం..

బేగంపేట: బేగంపేట సర్కిల్‌లో డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య ఆధ్వర్యంలో మంగళవారం సనత్‌నగర్ నియోజకర్గ అన్ని రాజకీ య పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీ , తదితర పార్టీల నేతలు పాల్గొన్నారు. ముఖ్యంగా జరగబోయే జీహెచ్ఎం సీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ లిస్టులో తప్పు ఒప్పుల సవరణ, నూతన ఓటర్ నమోదు పై చర్చించారు. కొత్తగా ఓటరు నమోదు చేసుకోవడానికి ఫారం 6, ఓటర్ లిస్టులో తప్పొప్పులు ఉంటే ఫారం 8, అడ్రస్‌లో మార్పు చేర్పులు 8Aలో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకురాలు కోట నీలిమ, కార్పొరేటర్ కొంతం దీపిక, నాయకులు చీర శ్రీకాంత్, విశాల్ సుదాం, మనోజ్ కుమార్, గంట సుధీర్ కుమార్, శివ కుమార్ లాల్, రమేశ్, పాండు, నారాయణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, ముఠా జై సింహా

సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోండి..

ఎమ్మెల్యే ముఠాగోపాల్.. లబ్ధిదారులకు చెక్కులు అందజేత

చిక్కడపల్లి, మార్చి 18: దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందిస్తున్నామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. గాంధీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రెండు లక్షల 70 వేల విలువగల చెక్కులను ఐదు మంది లబ్ధిదారులకు బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జై సింహతో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి పేద కుటుంబం కార్పొరేట్ వైద్యం పొందేందుకు సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్, మహమ్మద్ అలీ, చాంద్ పాషా, శంకర్ గౌడ్, మీడియా ఇన్‌చార్జి మచ్చకుర్తి ప్రభాకర్, ప్రవీణ్, కళ్యాణ్, బాక్సర్ కృష్ణ పాల్గొన్నారు.

రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలో పాన్ బజార్, రాజిగంజ్ మినీ గూడ్స్ వెహికల్ యూనియన్ సభ్యులు శ్రీనివాస్, జాంగీర్ భాయ్, యాది, రాజుల ఆధ్వర్యంలో మంగళవారం రంజాన్ మాసం 17వ రోజా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత అత్తిలి శ్రీనివాస్ గౌడ్, డివిజన్ నాయకులు, కిశోర్, లతీఫ్, సాయి, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. *– బేగంపేట్, మార్చి 18*

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టీషర్టులు అందజేత

విద్యార్థులకు టీ షర్టులు అందజేసిన ఎన్‌టీపీసీ అధికారులు

బన్సీలాల్ పేట్, మార్చి 18 : బోలక్‌పూర్ , మేకలమండి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలోని 675 మంది విద్యార్థులకు ఎన్‌టీపీసీ సంస్థ సదరన్ రీజియన్ హెడ్ క్వార్టర్స్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటిలో భాగంగా మంగళవారం టీ-షర్టులను పంపిణీ చేశారు. సంస్థ జనరల్ మేనేజర్ సూర్యనారాయణ ఫణిగిరి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ప్రియాంక, అఖిల్ పట్నాయక్ లు అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల కృషిని వారు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప, పూర్వ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ రెడ్డి, అభివృద్ధి కమిటీ సభ్యులు శేషగిరిరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థుల తరపున ఎన్‌టీపీసీ సంస్థకు వారు ధన్యవాదాలు తెలిపారు.

బీసీలకు 42శాతం చట్టబద్ధతపై కృతజ్ఞతలు..

సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజు గౌడ్, తదితరులు

చిక్కడపల్లి, మార్చి 18: బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన సందర్భంగా మంగళవారం తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజు గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టే విజయకుమార్ గౌడ్‌ల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలగౌని వెంకటేశ్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అనుమతిలేని నిర్మాణాలపై చర్యలు

బొల్లారం, మార్చి 18: అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే ఉపేక్షించే ది లేదని కంటోన్మెంట్ బోర్డు చీఫ్ ఇంజనీరింగ్ అధికారి ఉమా శంకర్ హెచ్చరించారు. మంగళవారం ఏడో వార్డు పరిధిలోని గన్‌రాక్ టీచర్స్ కాలనీలో ఓ భవన యజమాని అనుమతులు లేకుండా పెంట్‌హౌస్ నిర్మాణం చేపట్టాడు. ఈ నిర్మాణాన్ని బోర్డు ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బందితో కలిసి కూల్చివేశారు. భవిష్యత్తులో అనుమతులు లేకుండా, బోర్డు ని బంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించా రు. ఈ కూల్చివేతల్లో బోర్డు ఇంజనీరింగ్ అధికారులు దినేశ్, ఫణికుమార్, కృష్ణ కాంత్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యమకారుల అంశంపై అసెంబ్లీలో మాట్లాడాలి..

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు

సికింద్రాబాద్, మార్చి 18: అసెంబ్లీలో ఉద్యమకారుల అంశంపై మాట్లాడాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు కోరారు. ఈ మేరకు వారు మంగళవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశం తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ మంజూరు చేస్తామని హామీలు ఇవ్వడం జరిగిందని, అయితే నేటి వరకు ఇవ్వలేదని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యమకారుల హామీల అంశాన్ని ప్రస్తావించి ప్రభుత్వం నుండి స్పష్టమైన ప్రకటన వచ్చేలా చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ కచ్చితంగా తెలంగాణ ఉద్యమకారులకు అండగా నిలుస్తానని, ఆ అంశాన్ని అసెంబ్లీలో మాట్లాడుతానని హామీ ఇచ్చినట్లు ఉద్యమకారుల నా యకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లూరి అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడు జానకి రెడ్డి, గ్రేటర్ కన్వీనర్ జగన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి నరసింహ చారి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శత జన్మదిన వేడుకలు



సికింద్రాబాద్‌కు చెందిన వీశంశెట్టి యాదగిరి శత జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. యాదగిరి 1925లో జన్మించగా.. 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మంగళవారం సికింద్రాబాద్‌లోని ఓ హోటల్ కుటుంబ సభ్యుల మధ్య శత జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు ఐదుగురు సోదరులు, వారి కుమారులు, కుమార్తెలు, అల్లుళ్లు, కోడళ్లు, మనుమళ్లు, మునిమనువళ్లు, స్నేహితులు, బంధువులు హాజరయ్యారు. *– బేగంపేట, మార్చి 18*

ఓయూలో ఆంక్షలు విధించడం అప్రజాస్వామికం

హిమాయత్‌నగర్, మార్చి18: ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉద్యమాలపై జారీచేసిన నిషేధ ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీ ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ మంగళవాం ఒక ప్రకటనలో ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. విద్యార్థి ఉద్యమాలు, ఆందోళనలను నిషేధించడ మంటే ప్రజాస్వామ్య హక్కులను కాలరా యడమేనని పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతు కలను నులిమేయడం అత్యంత దౌర్భాగ్య మని ఆరోపించారు.

శాంతినగర్‌లో చలివేంద్రం ఏర్పాటు

చలివేంద్రాన్ని ప్రారంభించిన లాలాగూడ ఎస్ఐ గంగాధర్, సంఘ సేవకులు మధుబాబు

అడ్డగుట్ట, మార్చి 18 : మండుతున్న ఎండల నుంచి ప్రజల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాల ఏర్పాటు అనివార్యమని లాలాగూడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గంగాధర్ తెలిపారు. శాంతినగర్ చౌరస్తాలో సంఘ సేవకుడు పి. మధుబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. రోజురోజుకు ఎండలు ఎక్కువవుతున్న తరుణంలో అవసరం ఉన్న ప్రాంతాల్లో చలివేంద్రాల ఏర్పాటు కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని సూచించారు.

అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయండి

చిక్కడపల్లి, మార్చి 18: గాంధీనగర్ డివిజన్‌లో కొనసాగుతున్న సుందరీకరణ , అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానిక కార్పొరేటర్ పావనికుమార్ అధికారులకు సూచించారు. మంగళవారం జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం అసిస్టెంట్ ఇంజినీర్ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేశ్ ,సిబ్బందితో కలిసి ఆమె పర్యవేక్షించారు. ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వినయ్ కుమార్, నవీన్ కుమార్, రత్నసాయి చంద్, శ్రీకాంత్, సత్తిరెడ్డి, ప్రకాశ్ యాదశ్, జ్ఞానేశ్వర్, సాయి కుమార్, ఆనంద్‌రావు, ప్రశాంత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ

అడ్డగుట్ట, మార్చి 18 : దృష్టి లోపంతో బాధపడే విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే) ఎంతగానో ఉపయోగపడుతుందని డిప్యూటీ డీఎంహెచ్ఓ రాజశ్రీ అన్నారు. అడ్డగుట్ట ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గత నెలలో దృష్టిలోపంతో బాధపడుతున్నవారికి ఆర్‌బీఎస్‌కే, ఎన్‌బీసీపీ సంయుక్తంగా గాంధీ ఆసుపత్రిలో కంటి పరీక్షలు నిర్వహించారు. వారికి మంగళవారం పాఠశాలలో డిప్యూటీ డీఎంహెచ్ఓ చేతుల మీదుగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్డగుట్ట ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వీరు కాసర్ల, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బేగంపేట్ సర్కిల్‌లో మున్సీలదే హవా..?

25 ఏండ్లుగా అక్కడే విధుల నిర్వహణ..
అక్రమ నిర్మాణాలపైనే ఎక్కువ దృష్టి..
వీరు చెప్పింది అధికారులు కూడా వినాల్సిందే..!
వీరికి స్థాన చలం ఎప్పుడో..!

బేగంపేట, మార్చి 18 : బేగంపేట్ సర్కిల్ పరిధిలో ఏండ్ల తరబడి మున్సీలు తిష్టవేసి కూర్చుంటున్నారు. గత 25 నుంచి 30 ఏళ్లుగా ఒకే సర్కిల్ పరిధిలో ఉంటూ అధికారులనే శాసించేస్థాయికి ఎదిగారు. వీరు చెప్పింది అధికారులు వినాల్సిందే..ఎంతోమంది బేగంపేట్ సర్కిల్ ఉప కమిషనర్లు , టౌన్ ప్లానింగ్ ఏసీపీలు, సీపీలు మారుతున్నా.. వీరు మాత్రం ఒకే చోట విధులు నిర్వహిస్తున్నారంటే వారికున్న పలుకుబడిని అర్థం చేసుకోవచ్చు. బేగంపేట సర్కిల్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ పరిధిలో ఐదుగురు చైన్మెన్లు విధులు నిర్వహిస్తున్నారు. వీరంతా బదిలీలపై వెళ్లకపోవడంతో.. వారు చెప్పింది వినాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు అధికారులు ఆందోళన చెందుతున్నారు. వీరికి కొంతమంది రాజకీయ నాయకుల పలుకు బడి ఉందంటూ ప్రచారాలు చేసుకోవడం, అప్పుడప్పుడు స్థానిక ప్రజాప్రతినిధుల కార్యక్రమాలకు హాజరవుతూ కలరింగ్ ఇచ్చుకుంటారు. సర్కిల్ పరిధిలో ఉన్న వివిధ డివిజన్ల కార్పొరేటర్లతో కలిసివారు చెప్పిందే వేదం అన్నట్టుగా వ్యవహారాలను చక్కబెడుతుంటారు. వీరంతా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ అందినకాడికి రాబట్టుకోవడమే వీరికి ఇక్కడ ప్రధాన విధి. ఈ మున్సీలను బదిలీవేసే అధికారం జోనల్ కమిషర్లకు ఉంటుంది. కానీ ఇప్పటి వరకు ఏ ఒక్కజోనల్ స్థాయి అధికారి కూడా వీరిని బదిలీ చేయలేక పోయారు. దీంతో వారు ఆడింది అటా పాడింది పాటగా సాగుతోంది.

బేగంపేట్ సర్కిల్ పరిధిలో రాంగోపాల్‌పేట, బేగంపేట్, బన్సీలాల్‌పేట, మోండామార్కెట్ డివిజనులు కొనసాగుతున్నాయి. ఈ నాలుగు డివిజన్లలో ఐదుగురు మున్సీలు విధులు నిర్వహిస్తుంటారు. వీరి ప్రధాన విధులు.. వారి వారి పరిధిలో కిందిస్థాయిలోకి వెళ్లి ఎక్కడ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారా, పురాతన భవనాలపై అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారా, ఆయా బస్తీల్లో నిర్మిస్తున్న నిర్మాణాల వల్ల స్థానికులకు ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా, నిర్మాణ దారులు అనుమతులు తీసుకొని చేపడుతున్నారా, లేక అనుమతులు లేకుండా చేపడుతున్నారా, లేక నిబంధనలకు విరుద్ధంగా నాలాలపై నిర్మాణాలు చేస్తున్నారా, తదితరవాటిని పరిశీలిస్తూ.. రోడ్లపై భవన నిర్మాణాల సామగ్రిని చేయకుండా చూస్తుంటారు. అక్కడ జరిగే ప్రతి విషయాన్ని సెక్షన్ మేనేజర్లకు సమాచారం అందించాల్సి ఉంటుంది. అయితే.. వీరు ఏ అధికారి మాట వినరు, అన్ని విషయాల్లో తలదూరుస్తూ, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వీరి ఆగడాలకు అడ్డుకట్ట వేసి, ఇక్కడి నుంచి బదిలీ చేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఉద్యోగాల పేరుతో మోసం

బంజారాహిల్స్ మార్చి 18: ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ డబ్బులు వసూలు చేసి మోసం చేసిన కన్సల్టెన్సీ సంస్థ నిర్వాహకులపై బాధితులు పోలీసులకు తెలియజేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 1 లోని సూఫీ చాంబర్స్ నాలుగో అంతస్తులో కొంతకాలంగా ఫ్యూజన్ ఫ్యూచర్ హబ్ పేరుతో కన్సల్టెన్సీ సంస్థ నడుస్తుంది. వాట్సప్ ద్వారా నిరుద్యోగులకు వల వేస్తూ ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు.వారి మాటలు నమ్మిన పలువురు యువతీ యువకులు సంస్థ వద్దకు వచ్చిరూ . 3వేల నుంచి రూ .5వేల దాకా చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకునారు. నెలలు గడిచినా ఉద్యోగాలు రాక పోవడంతో తమ డబ్బులు వెనక్కి ఇవ్వాలంటూ నిర్వాహకులను కోరగా , నేడు రేపు అంటూ కాలయాపన చేస్తున్నారు మంగళవారం ఆఫీసు వద్దకు నాగారం ప్రాంతానికి చెందిన జి దివ్య, మనోజ్ఞ, తదితరులు వచ్చి డబ్బుల కోసం డిమాండ్ చేశారు. అయితే అక్కడి సిబ్బంది వారిని దూషించడంతోపాటు , దురుసుగా ప్రవర్తించారు. దీంతో తాము మోసపోయినట్లు గుర్తించిన బాధితులు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ వద్ద నుంచి డబ్బులు తీసుకున్న వైభవ్ సంతోశ్ గైక్వాడ్, డేవిడ్, నేహా, హరీశ్ తదితరుల మీద చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కుష్ఠు నివారణకు ఇంటింటి సర్వే

జూబ్లీహిల్స్, మార్చి18: కుష్ఠు నివారణకు నేటి నుంచి ఇంటింటి సర్వే చేపట్టనున్నట్లు శ్రీరామ్ నగర్ ఎస్ పీ హెచ్ ఓ డాక్టర్ బి. విజయ నిర్మల తెలిపారు. మంగళవారం శ్రీరాం నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్వేపై వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ (ఎల్‌సీడీసీ) లో భాగంగా మార్చి 31 వరకు సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. సంపూర్ణ కుష్ఠ నివారణకు వైద్య సిబ్బంది ప్రతి ఇంటికెళ్లి సర్వే చేయాలని ఆదేశించారు. చేతులు, కాళ్లు, శరీరం పై తెల్ల మచ్చలు ఉన్నవారిని గుర్తించి స్క్రీనింగ్ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో లెప్రసీ డీపీఎం ఓ రాధాకృష్ణ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అశిత, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

వ్యవసాయ అనుబంధ రంగాలపై దృష్టి పెట్టాలి

వ్యవసాయ యూనివర్సిటీ ,(హైదరాబాద్)మార్చి 18 :తక్షణ ఆదాయం కాకుండా, రైతులను ప్రోత్సహిస్తే భవిష్యత్తు మీదేనని వ్యవసాయ డివిజన్ అధికారి రాజేంద్రనగర్ శిక్షణ కేంద్రం డీడీ వెంకటేశ్వర్లు అన్నారు. ఫర్టిలైజర్ డీలర్స్ డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఎక్టెన్షన్ సర్వీసెస్ ఇన్పుట్ డీలర్ల శిక్షణ కేంద్రం లో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో వ్యవసాయ అనుబంధ రంగాలపై ఎక్కువగా జీవనం కొనసాగిస్తున్నారని వారికి అండగా ఉండేందుకు విత్తన ఎరువులు, పురుగు మందులు విక్రయించేందుకు డీలర్ కొనసాగుతున్న వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. శిక్షణలో వివరాలు తెలుసుకొని రైతుకు అండగా ఉండాలని ఆయన సూచించారు. 2024 -25కు చెందిన 6వ బ్యాచ్‌కు శిక్షణ ఇచ్చారు. ఏడాది పాటు కొనసాగే ఈ శిక్షణలో వారంలో ఒకరోజు చొప్పున 48 వారాలు శిక్షణ ఉంటుందన్నారు. కనీస అర్హత పదవ 10 పాసై ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు సమీపంలోని వ్యవసాయ అధికారిని సంప్రదించాలని ఆయన సూచించారు.

పూలే దంపతుల విగ్రహాలను ప్రతిష్ఠించాలి

ఖైరతాబాద్, మార్చి 18 : హైదరాబాద్ నగరంలో మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే విగ్రహాలను ప్రతిష్ఠించి ఆ ప్రాంతాన్ని పట్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని బీసీ కుల సంఘాల రాష్ట్ర ఐక్య వేదిక అధ్యక్షుడు కాటం నర్సింహా యాదవ్ కోరారు. పంజాగుట్టలోని ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీలో బీసీల బిల్లు పెట్టడంతోనే సరిపోదని, వారి సంక్షేమానికి పాటుపడాలన్నారు. బీసీలకు వృత్తి విద్య నైపుణ్య కేంద్రాలను నెలకొల్పాలని, వారికి సరైన శిక్షణ ఇచ్చి సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో వేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ యుద్ధ వీర్, కార్యదర్శులు జి. శ్రీదేవి, బి. రమేశ్, మాలతి, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ. వెంకటేశ్, పి. రేణుక, బి. రాకేశ్, రాధ, అనురాధ పాల్గొన్నారు.

22,23లలో 'రూపసజ్జ' రూపాలంకరణ కార్యశాల

చిక్కడపల్లి, మార్చి 18: ప్రముఖ సాంస్కృతిక సంస్థ నవ్య నాటక సమితి ఆధ్వర్యంలో 'రూప సజ్జ' రూపాలంకరణ కార్యశాలను ఈ నెల 22 , 23 తేదీల్లో సుల్తాన్ బజార్‌లోని శ్రీ కృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయంలో నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్ తెలిపారు. మంగళవారం చిక్కడపల్లిలోని సమితి కార్యాలయంలో ఈ కార్యశాల పోస్టర్‌ను రాష్ట్ర ఖజానా , లెక్కల శాఖ ఉపసంచాలకురాలు వసుంధర, ప్రముఖ నృత్యగురువు డాక్టర్. సుమిత్ర వేలూరి సమితి సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు విజయకుమార్ మాట్లాడుతూ.. భారతీయ శాస్త్రీయ నృత్యాలకు, నృత్యకళాకారులకు, నృత్యగురువులకు అతి ముఖ్యమైన రూపాలంకరణ, కేశాలంకరణలో నిష్ణాతులు శ్రీ బొమ్మా సుదర్శన్ ఈ కార్యశాలను రెండు రోజులపా టు నిర్వహిస్తారని తెలిపారు. అలంకరణలోని పద్ధతులను, మెళకువలను నేర్పుతారని తెలిపారు. ఈ సందర్భంగా వసుంధర మాట్లాడుతూ.. నవ్య నాటక సమితి నృత్య సంగీతకళాకారులకు ఉపయోగపడే విధంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సమన్వయకర్తలు నిష్టల సుధామాల, మధుమతి కులకర్ణి , తదితరులు పాల్గొన్నారు.

బండ్లగూడలో హైడ్రా అధికారుల పర్యటన

బండ్లగూడ, మార్చి 18. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంగళవారం హైడ్రా అధికారులు పలు ప్రభుత్వ, పార్కు స్థలాలను పరిశీలించారు. కార్పొరేషన్ పరిధిలోని భవానీనగర్‌లో ఇటీవల పార్కు స్థలాన్ని కొందరు వ్యక్తులు తమ పేర్లపై రిజిస్ట్రేషన్ చేసుకుని కబ్జాకు ప్రయత్నించిన విషయం తెలిసిందే. దీంతో కాలనీవాసులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతోపాటు రాక్ చర్చి వద్ద ఉన్న ఎర్రకుంట స్థలాన్ని కూడా కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో మంగళవారం హైడ్రా అధికారులు పరిశీలించారు.

వ్యక్తి మృతి

కవాడిగూడ, మార్చి 18 : అనారోగ్యంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. దోమలగూడ పోలీసుల వివరాల ప్రకారం.. సోమవారం మధ్యాహ్నం నుంచి ఎల్ఐసీ కాలనీ సమీపంలో తిరుగుతూ కనిపించిన గుర్తు తెలియని వ్యక్తి మంగళవారం ఉదయం ఎల్ఐసీ కార్యాలయం ముందు ఉన్న ఫుట్‌పాత్‌పై మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి..108కు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి సంబంధీకులు ఎవరైనా ఉంటే ఫోన్: 8712661521కు సంప్రదించాలని పోలీసులు కోరారు.

బేగంపేటలో వ్యక్తిపై కత్తులతో దాడి

బేగంపేట, మార్చి 18: బేగంపేటలో ఓ వ్యక్తిపై కత్తులతో దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటన బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. వెంకటేశ్ యాదశ్(35) అనే వ్యక్తి బేగంపేట భగవంతపూర్‌లో ఉంటున్నాడు. ఆటో ట్రాలీ నడిపిస్తుంటాడు. మంగళవారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై వచ్చిన ముగ్గురు వ్యక్తులు వెంకటేశ్ యాదవ్‌పై కత్తులతో దాడి చేశారు. గాయాలతో గగన్ విహారి కాలనీ పార్కు వద్ద పడిపోయాడు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని అతడిని అంబులెన్స్ లో గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

IN THE HIGH COURT OF JUDICATURE AT HYDERABAD FOR THE STATE OF TELANGANA
WP No. 10649 OF 2023

Between:
Sri Charlapally Vinod Kumar and 3 others
...PETITIONERS
AND
State of Telangana and 4 others
...RESPONDENTS

To - **(Respondent No. 4)**
R.K. Towers, Residence Welfare Association, Rep. by its President B.Rajagopala Rao, R/o. Flat No. 103, R.K. Towers, Block-A2, Mayuri Marg, Begumpet, Secunderabad.

Please take notice that the above named petitioners herein filed the above writ petition questioning the revocation order passed by the Municipal Corporation. You are Respondent No. 4 in the said writ petition.

As you are not responding to the notices, High Court directed to take out steps through paper publication. Hence, notice is hereby given to you to appear on or before 03-04-2025. Please take notice.

"By the order of the Court"
K.SAI SRI HARSHA, Advocate
Flat No. A-2, 1st Floor, Maitri Bhavan, Plot No. 23, Road No. 3, Banjara Hills, Hyderabad-34, **